షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి కార్యక్రమం

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి 21:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో శనివారం స్వాతంత్ర సమరయోధులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 12వ వర్ధంతి కార్యక్రమం విగ్రహ కమిటీ మరియు మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ బిజెపి పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్ లు మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారని కన్న కలలు తీరిక ముందే తుది శ్వాస విడిచారని అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలిచిన బాపూజీ బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తన సర్వస్వం ధార పోశారని అన్నారు తన జీవితకాలం అంతా ప్రజల కోసమే పరితపించారని తెలంగాణ తొలి తరం ఉద్యమకారులు బాపూజీ ఒకరని తెలంగాణ విముక్తి కల్పించేందుకు నిజాం పాలకులను ఎదిరించారన్నారు తెలంగాణ స్వరాష్ట్రం కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమకారులకు ఆదర్శంగా నిలిచారు స్వాతంత్ర సమరయోధుడి గా సీనియర్ నేతగా తన ప్రభావాన్ని చూపగలిగారని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి స్థానిక కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం కౌన్సిలర్ లు జిందం లక్ష్మీనారాయణ మోర్తాడ్ లక్ష్మీనారాయణ సీనియర్ నాయకులు గడ్డం మధు జిల్లా ధనుంజయ్ జక్కుల జగదీశ్వర్ గుడ్ల మనోహర్ ఆడెపు మధు ఇందూరి సత్యం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత కటకం వినయ్ జక్కుల ప్రవీణ్ ఎక్కల్ దేవి రామచంద్రం పడాల గణేష్ చిన్న శ్రీనివాస్ ఎక్కలదేవి గంగాధర్ ఎక్కలదేవి నవీన్ ఎంబేరి సత్యనారాయణ కస్తూరి రమేష్ ఆడెపు నరేష్ వివిధ పార్టీల నాయకులు పద్మశాలి సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మెట్ పల్లి లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమం

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 21:** మెట్ పల్లి పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు తెలంగాణ సాధన ఉద్యమ యోధుడు మాజీ మంత్రి దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శాస్త్రి చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ అధ్యక్షులు ద్యావన పెల్లి రాజారాం ఉపాధ్యక్షులు సంకు ఆనంద్ కార్యదర్శి భీమనాతి సత్యనారాయణ బెతు భాస్కర్ అన్నం నాగరాజు గుంటుక గౌతం వడ్డేపల్లి శ్రీనివాస్ పద్మశాలి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కోరుట్ల లో ఉచిత గుండె వైద్య శిబిరం

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 21:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం కోరుట్ల లోని 15వ వార్డు సినారే భవన్ హాజీపురాలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ ఆడెపు కమల మధు ప్రారంభించారు. ఈ శిబిరంలో 300 మందికి బీపీ షుగర్ ఈసీజీ 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. ఆసుపత్రి జనరల్ సర్జన్ డాక్టర్ తాహా జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హర్షిత్ వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా సెలవులతో సంబంధం లేకుండా రాత్రి పగలనే తేడా లేకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ ముజ్జు దాసరి చంద్రశేఖర్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన హెచ్ ఎం మధుసూదన్ రెడ్డి







**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 21**: జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ భీమారం మండలంలోని మన్నె గూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో హైస్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి అలాగే ఇండ్లల్లో కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తల్లిదండ్రులు పిల్లలు తినేముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోకపోతే సీజనల్ వ్యాధులైన టైఫాయిడ్ మలేరియా డెంగీ ఫైలేరియా వ్యాపించే ఆస్కారం ఉంటుందని పాఠశాల పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు ప్రగతిపై కూడా చర్చించి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కస్తూరి ఉపాధ్యాయులు గుర్రాల హరి కృష్ణ లక్ష్మి నారాయణ శశాంక్ బాలకిషన్ చంద్రశేఖర్ పాషా ల తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు షణ్ముఖ వెలుగు తెలుగు దినపత్రిక తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి అల్లాడి రాము గుప్తా కటుకం రఘు చింతకింది లింగారెడ్డి గొడ్డుబర్ల గణేష్ కొత్తపల్లి కళ్యాణ్ చిట్రెడ్డి రాజేష్ కైరంకొండ వెంకటేష్ మైదాను నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

## అన్ని వసతులు ఉన్నా ప్రారంభానికి నోచుకోని సివిల్ కోర్టు భవనం

**20 లక్షలు ఖర్చు చేసి ఏడాది కావస్తున్న ఇప్పటివరకు ప్రారంభించకపోవడం దారుణం**

**లేని పక్షంలో మరో ఉద్యమం చేయవలసి వస్తుంది**

**బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం**



**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి సెప్టెంబరు 21:** మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం అల్లా దుర్గం లో సివిల్ కోర్టును వెంటనే ప్రారంభించాలని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అల్లా దుర్గం సబ్ డివిజన్ కు మంజూరైన సివిల్ జడ్జ్ కోర్టును వాయిదాలు వేస్తూ ప్రభుత్వం ఇప్పటికి ప్రారంభించకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు వ్యయ ప్రయాసలతో నష్టపోతున్నారు. గత ఏడాది జేఏసీ ఆధ్వర్యంలో 41 రోజులు నిరాహార దీక్షలు వివిధ పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వం అల్లా దుర్గం రెగోడ్ పెద్ద శంకరం పేట్ టేక్మాల్ నాలుగు మండలాల వివిధ న్యాయ సేవల పరిష్కారానికి సివిల్ కోర్ట్ అల్లా దుర్గం లో మంజూరు చేయగా తాత్కాలిక భవనాన్ని కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు. భవనం కోసం 20 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏడాది కావస్తున్నా ఇప్పటివరకు ప్రారంభించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే చొరవ చూపించి తగిన న్యాయం చేయాలన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం న్యాయ సంబంధిత కేసుల సత్వర పరిష్కారం కోసం వెంటనే కోర్టును ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతానికి చెందిన 1800 కేసులు మెదక్ కోర్టు లో పెండింగ్ లో ఉన్నాయని ప్రజలకు న్యాయం జరగాలంటే కోర్టును వెంటనే ప్రారంభించాలని లేని పక్షంలో మరోసారి ప్రజా ఉద్యమం చేయవలసి వస్తుందని హెచ్చరించారు.

## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కి నివాళులు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 21:** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు తెలంగాణ సాధన ఉద్యమ యోధుడు మాజీ మంత్రి దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శాస్త్రి చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ అధ్యక్షులు ద్యావన పెల్లి రాజారాం ఉపాధ్యక్షులు సంకు ఆనందు కార్యదర్శి భీమ నాతి సత్యనారాయణ బేతు భాస్కర్ అన్నం నాగరాజు గుంటుక గౌతం వడ్డేపల్లి శ్రీనివాస్ ద్విజేందర్ పద్మశాలి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళులు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 21:** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు తెలంగాణ సాధన ఉద్యమ యోధుడు మాజీ మంత్రి దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శాస్త్రి చౌరస్తా లో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించి ఆయన చేసిన సేవలు పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి పొన్నాల రమేష్ మాజీ సర్పంచ్ గూడూరు తిరుపతి ఆడెపు రమణ జాజాల రాజగోపాల్ జాకీర్ ఇల్లెందుల రమేష్ ఏం ఏ ముఖీం పులి నాగరాజు పుల్లూరు వెంకటేశ్ ప్రసాద్ చరణ్ సింగ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## గంజాయి అమ్ముతున్న ఐఐటీ విద్యార్థి ఐటీ ఉద్యోగిని అరెస్టు చేసిన ఎక్సైజ్ అధికారులు

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 21:** ఎస్సార్ నగర్ లోని పీజీ హాస్టల్లో ఉంటూ గంజాయి అమ్మకాలు సాగిస్తున్న ఐఐటీ విద్యార్థి పవన్ తో పాటు ఐటీ ఉద్యోగిని అరెస్ట్ చేసిన ఎక్సైజ్ అధికారులు మణి కొండ కూకట్ పల్లి ఎస్ఆర్ నగర్ ప్రాంతాల్లో ఎక్సైజ్ పోలీసుల సోదాలు చేయగా మణి కొండలో ఐటీ ఉద్యోగి లోకేష్ ఇంట్లో 1.75 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని అతనికి గంజాయి అమ్మిన శ్రీకాంత్ అనే వ్యక్తిని కూకట్ పల్లిలో పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు 20 వేలకు కిలో గంజాయి అమ్ముతున్న నిందితులు వీరి వద్ద గంజాయి కొనుగోలు చేసిన 22 మందిని గుర్తించి 22 మంది పైన కేసులు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు



# హిందువుల భూతల స్వర్గం తిరుమల పవిత్రతను కాపాడండి

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 21 :** హిందువుల ఆరాధ్య దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయంలోని లడ్డు ప్రసాదం కల్తీ చేప నూనె జంతువుల కొవ్వు నెయ్యి పై గత కొన్ని రోజులుగా జరుగుతున్న లడ్డు ప్రసాద కల్తీ విషయంలో హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని నిరసిస్తూ కల్తీ చేసిన వారిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని దోషులుగా తేలిన వారిని కఠినంగా శిక్షించాలని మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు మైలారం రాంబాబు పోస్టర్ ఆవిష్కరించి నిరసన వ్యక్తం చేశారు హిందువులంతా ఏకమై తిరుమల పవిత్రతను కాపాడాలని కోరారు ఈ వ్యవహారం పై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని రాంబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఎల్మి రవి కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ తదితరులు పాల్గొన్నారు.



